

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 19 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 16


## కమ్యూనిటీ మీడియేటర్లు సమాజశాంతికి పాటుపడాలి

చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్

కమ్యూనిటీ పెద్దలకు మూడు రోజుల శిక్షణ ప్రారంభం



వరంగల్ లీగల్: ఏప్రిల్ 18 :మేజర్ న్యూస్ (సూర్య) కమ్యూనిటీ మీడియేటర్లు సమాజ శాంతికి పాటుపడాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. హనుమకొండలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆయా న్యాయ సేవా సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మిగతా 2లో..

# దేశానికి రోల్ మోడల్ భూ భారతి

- పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి
- పార్ట్- బి లో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం
- అబాదీ ఇళ్లకు కూడా డాక్యుమెంట్లు
- త్వరలో భూభారతి టోల్ఫ్రీ నెంబర్
- గిరిజన ప్రాంత సమస్యలపై కమిటీ ఏర్పాటు
- ప్రభుత్వం ఒక చట్టం రూపొందిస్తే ఆ చట్టం పేదవాడికి చుట్టంలాగా ఉండాలి
- ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుంది
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




వెంకటాపూర్ (రామప్ప) ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్ సూర్య): గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ -బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని, ఈ భూములకు భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,

## ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాతశిశువు మృతి

వైద్యుల నిర్లక్ష్యంగానే తమకు కడుపుకోతంటూ బాధితుల ఆందోళన



## వర్షం ఈదురుగాలులతో వరి రైతులకు భారీ నష్టం





## ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో కేసీఆర్ సమీక్ష

### పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రల్ 18, మేజర్ న్యూస్: ఈనెల27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో జరగనున్న పార్టీ రజతో త్సవ సభ నేపథ్యంలో శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో కేసీఆర్ ఎమ్మెల్సీ కవిత తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. రజతోత్సవ సభ నేపథ్యంలో సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం , అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించి తగిన సూచనలు చేశారు.సమావేశంలో హనుమకొండ జిల్లా బీఆ ర్ఎస్ అధ్యక్షులు , మాజీ చీఫ్ విప్ దాస్యం



వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఒడితెల సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణితో రామప్పకు ముప్పు

భవిష్యత్తు ప్రమాదాలపై చర్చ...

రామప్ప లో ప్రపంచ వారసత్వ దినోత్సవం నిర్వహించిన కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్




# దేశానికి రోల్ మోడల్ భూ భారతి



మొదటి పేజీ తరువాయి..

మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సిసిఎల్‌ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు. గతంలో 2020- ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025- భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాసగృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం అన్నారు. భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్‌ఏ కార్యాలయంను అనుసంధానించే టోల్‌ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం అని తెలిపారు. గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. 2020 ధరణి చట్టంలో సాదా బైనమ అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదా బైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తు లో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూభారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. నాయకుల స్వార్థం కోసం గాని, వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందనీ, పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని, కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికీ అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు స్వయంగా పేదవాడి కష్టాన్ని వారి సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కారం చూపాలన్నారు. రైతులు తొందరపడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా



అపోహలకు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అన్నారు. రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూభూభారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు ఎవరు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు.స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు. తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ...తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం. రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ అప్పులు తీర్చుతూ సంక్షేమ ఫలాలను అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తించాలని కోరారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ



వాతావరణం మొదలైందని అన్నారు. ఈ చట్టంపై అవగాహన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్ లు స్వయంగా ప్రతి రైతుతో మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుతూ రైతుల భూ సమస్యలను తెలుసుకుంటున్నారని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏ భూమి పై కాస్తులో ఉన్నారో వారి ఆధీనంలో ఉన్న భూమిపై హక్కు ఎలా కల్పించాలో ఈ చట్టం వివరంగా ఉందని స్పష్టం చేశారు. మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు వాగ్దానంలో అన్నింటిని అమలు చేస్తున్నామని, ఇచ్చిన వాగ్దానాలు కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో నిరుపేదలు కడుపునిండా తిండి తింటున్నారని హర్షం వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఎన్ ఆర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు ధరణి పేరుతో రైతులను దగా చేశారని, గత పది సంవత్సరాలుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలను అన్యాయంగా తొలగించి ఆవేదనకు గురి చేశారని, దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశంతో భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. తీసుకువచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పాపం తగిలే గత ప్రభుత్వం ఓటమి పాలైందని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు రైతులను ఎవరికి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. 2025 భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారాలు చట్టబద్ధంగా స్థానిక తహసిల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ అధికారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు.భూభారతి చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరూ కూడా మధ్యవర్తులతో దళారులతో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమములో ఏఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్డిఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సాంస్కృతిక కళాకారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాతశిశువు మృతి

### వైద్యుల నిర్లక్ష్యంగానే తమకు కడుపుకోతంటూ బాధితుల ఆందోళన

ములుగు రూరల్, ఏప్రిల్18 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో నవజాత శిశువు శుక్రవారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. అయితే వైద్య నిర్లక్ష్యంమే తమ కుమారుని మృతి కారణమని బాధితులు ఆందోళన చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. బండారుపల్లి గ్రామానికి



చెందిన బిల్ల రవళి పురుటి నొప్పులు రావడంతో కుటుంబసభ్యులు గురువారం ఉదయం ప్రభుత్వాసుపత్రికి నార్మల్ డెలివరీ చేస్తామంటూ రోజంతా ఆస్పత్రిలోనే ఉంచారని, పురిటి నొప్పులతో బాధపడుతున్నా సర్జరీ చేయకుండా నిర్లక్ష్యం చేశారని రవళి భర్త బిల్ల చందు ఆరోపించాడు. వైద్యుల నిర్లక్ష్యంతోనే శిశువు మృతి చెందిందని బాధిత కుటుంబ సమభ్యులు, బంధువులు ఆస్పత్రి ఎదుట జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. కాగా పోలీ సులు ధర్నావద్దకు చేరుకొని బాధితులచే ఆందోళన విరమింపజేశారు.

## వర్షం ఈదురుగాలులతో వరి రైతులకు భారీ నష్టం

### తెల్లబడి పోతున్న వరి కంకులు

### పంట పాలు తాగే దశలోనే రైతులను దెబ్బతీసిన వర్షం

గణపురం రూరల్ ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి వ్యవసాయ సీజన్ వరి రైతులకు కలిసి రావడం లేదు గత రెండు సంవత్సరాలుగా పంట చేతికందే దశలోనే వరి రైతులు నష్టాన్ని చవిచూస్తున్నారు. గతవారం ఈదురు గాలులు వర్షాలతో మరోసారి రైతులకు తీరని నష్టం వాటిల్లింది వర్షం ఈదురుగాలుల వల్ల పొట్ట దశలో ఉన్న వరి పంటలతో పాటు పాలు తాగుతున్న వరి కంకులు కూడా తెల్లబడిపోతున్నాయి. ఊహించని విధంగా అకాల వర్షం రైతులకు నష్టాన్ని మిగిల్చింది. ఇప్పుడిప్పుడే తెగుళ్ళ నుండి కోలుకుంటున్న పంటలకు వర్షం ఈదురు గాలులు శాపంగా మారాయి. ఈసారి కూడా వరి రైతులు నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

# జిల్లా పర్యటనలో మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా పర్యాటన లో భాగంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలికాప్టర్ ద్వారా చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామ కృష్ణ రావులకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొంగులేటి, సీతక్కతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరుకాగా గట్టమ్మ ఆలయం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సురేఖ గట్టమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.











## ఫోటో, వీడియో జర్నలిస్టుల సంక్షేమ సంఘం నేతలను సన్మానించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు

హనుమకొండ, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ సూర్య: నూతనంగా ఎన్నికైన ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో, వీడియో జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంపెట సుధాకర్, ప్రధాన కార్యదర్శి బొల్ల అమర్, కోశాధికారి గొట్టె వెంకన్న లను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్ లు క్లబ్ హాల్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ కాలంతో పోటీ పడుతూ విధులు నిర్వహించే ఫోటో, వీడియో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. త్వరలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు అందించనున్న ప్రైవేటు ఇంటిస్థలాల కేటాయింపులో ఫోటో, వీడియో జర్నలిస్టులకు ప్రాధానమిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బొడిగె శ్రీను, ఈసీ మెంబర్ ఎండీ నయీం పాషా, సీనియర్ జర్నలిస్ట్ వల్లాల బుచ్చిరెడ్డి, తోట తిరుమల్, ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని జయప్రదం చేయండి



జఫర్ గడ్, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 21న హైదరాబాదులో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ రడపాక డానియల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల హామీలు 250 గజాల ఇంటి స్థలం, రూ. 25 వేల పెన్షన్ ను అమలు చేయాలని, కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. 21న జరిగే ఉద్యమకారులకు ప్లీనరీకి జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా మాజీ ఎమ్మెల్యే



నడి కూడ ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య: పరకాల నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు.శుక్రవారం నడికుడ మండలం చౌటుపర్తి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు గోగుల రాజిరెడ్డి తల్లి లచ్చమ్మ ఇటీవలే మృతిచెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా లచ్చమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చందు మరియు మండల సమన్వయ కమిటీ సభ్యులు మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు లోడె శ్రీనివాస్

మంగపేట, ఏప్రిల్ 18, సూర్య(మేజర్ న్యూస్): నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ గ్రామంలో గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసి, అవమానపరిచిన వీడీసీ సభ్యులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు లోడే శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మంగపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మండల గౌడ సంఘం అధ్యక్షులు రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాళ్లరాంపూర్లో జరిగిన వీడీసీ పెద్దలను తక్షణమే అరెస్ట్ చేయాలని కల్లు గీత కార్మికులతో నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా లోడే శ్రీనివాస్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో వివిధ వృత్తులు చేస్తున్న కుర్మ, యాదవులు, ముదిరాజ్, బెస్త, వడ్డెర, నాయి బ్రాహ్మణ, నేత, మరియు దళితులు తదితరచేతి వృత్తిదారులను సాంఘిక బహిష్కరణ చేస్తున్న వీడిసిలను శాశ్వతంగా లేకుండా నిషేధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గాజుల ఈశ్వర్ గౌడు, గాజుల వెంకటేశ్వర్లు గౌడ్, గంట చిట్టిబాబు గౌడ్, బూర శ్రీనివాస్ గౌడ్, పానుగంటి వెంకటేశ్వర్లు గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, జాడి శేఖర్ గౌడ్, బూర సాంబయ్య గౌడ్, పంజాల సత్యం గౌడ్, పందాల హరిబాబు గౌడ్, ఓరగంటి రాంబాబు గౌడ్, బూర నరేష్ గౌడ్, గుండెబోయిన శీను గౌడ్,శేఖర్ గౌడ్ కోరుకొప్పుల రాము గౌడ్, కోరుకొప్పుల సత్యం గౌడ్, కుప్పల పున్నం రావు గౌడ్, చిన్న చంద్రం గౌడ్, పెద్ద చంద్రన్న గౌడ్ ,ఉడుగుల సాంబయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు శుక్రవారం విచ్చేయగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ డి.సి.సి. బ్యాంకు ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన శిక్షణ , కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

రేగొండ, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య) : రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు... మండలంలోని దామరంచ పల్లి గ్రామానికి చెందిన బండి కుమారస్వామి మండల కేంద్రంలోని రావులపల్లి లో ఉన్న అత్తగారింటికి ద్విచక్ర వాహనంపై వచ్చి తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలో పెద్ద బస్టాండ్ వద్ద మహాదేవ్ పూర్ నుండి హనుమకొండ వైపుకు అతి వేగంగా వెళుతున్న కార్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న బండి కుమారస్వామికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 వాహనంలో హనుమకొండ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్ఐ ఎన్ సందీప్ కుమార్ చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

శాయంపేట, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని గట్లకనిపర్తి, మైలారం, పెద్దకోడేపాక, జోగంపల్లి, కొప్పుల వసంతాపూర్, సూర్యనాయక్ తండా, కాట్రపల్లి, ప్రగతి సింగారం, నేరేడుపల్లి, పత్తిపాక, శాయంపేట, పత్తిపాక గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎటువంటి అక్రమాలు చేయకూడదని, మిల్లు యజమానులు రైతులను మోసం చేయకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు అక్రమాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు పండించిన వరి ధాన్యానికి బోనస్గా ప్రభుత్వం రూ.500 ఇస్తున్నామని, రైతులకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కలుగుల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, వ్యవసాయ అధికారి



గంగాజమున, మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసని చంద్రప్రకాష్, పరకాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్లా చక్రపాణి, అబ్బు ప్రకాశ్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, చిందం రవి, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### రైతులకు హార్వెస్టర్ ద్వారా వరి కోత విధానం పై అధికారులు అవగాహన కల్పించాలి.. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నెక్కొండ ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ మండలం గొట్లకొండ గ్రామంలో మహిళ సంఘాలచే నిర్వహించే గాయత్రి వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి లు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ



రైతులకు ఏకాకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణా ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారవాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచిం



చారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు .గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని



అధికారులను ఆదేశించారు.వేసవికాలం కాబట్టి వీలైనంతగా నీడలో ఉండాలని రైతులకు సూచించారు.ప్రజల సంక్షేమం,రైతు అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరి కోతలపై రైతులకు అవగాహన కల్పించి ప్యాడి క్లీనర్ లను పూర్తిస్థాయిలో ఉపయోగించి ధాన్యంలో తాలు లేకుండా , 17% మాయిశ్చర్ తగ్గకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ కిష్టయ్య, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్లు బాలయ్య శ్రీనివాస్ రావుల హరీష్ రెడ్డి, పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం

**పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుంది**

**రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలి**

**రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి**

**వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ ,ఏప్రిల్ 18 ,మేజర్ న్యూస్ సూర్య: రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమమని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండ లోని 49 ,50 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రకాష్ రెడ్డి పేట ఆటో స్టాండ్ జంక్షన్ నుండి ₹జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ పాద యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు,ప్రజలతో కలిసి రాజ్యాంగం పై బీజేపీ చేస్తున్న కుట్ర ను ప్రజలకు వివరించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుందని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ రక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలన్నారు. కులాలు, మతల



మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ బిజెపి రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. మోడీ మూర్ఖత్వపు పాలనను ప్రజలకు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బీజేపీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. గుజరాత్ లో ఉన్న 60 శాతం మందికి బిజెపిని ఓడించాలని ఉద్దేశంతోనే ఉందని తెలియజేశారు. దేశ ప్రజలకు ప్రేమ పంచాలనే సదుద్దేశంతో రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారని వెల్లడించారు. ఈ పోరాటం మనకోసమే కాదు మన భవిష్యత్తు తరాల కోసమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ




సైనికులు గా పని చేసి రానున్న ఎన్నికల్లో ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం గ్రామంలోని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజమల్లా రెడ్డి, మహమ్మద్ అఫ్సర్, కార్పొరేటర్లు నెక్కొండ కవిత కిషన్, మానస ఇనుగుల మానసా రాంప్రసాద్, డివిజన్ కో-ఆర్డినేటర్లు నాయిని లక్ష్మా రెడ్డి బండారి జనార్ధన్ గౌడ్, దొంతి తిరుపతి రెడ్డి, మహమ్మద్ బషీర్, మహమ్మద్ ఫయ్యాజ్, మాజిద్ మిర్జా, రాము, దివ్య, సునీత, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంలో పారదర్శకంగా యూనిట్ ఎంపిక జరగాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ ,ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ సూర్య: రాజీవ్ యువ వికాస్ పథకంపై మండల్ లెవెల్ కమిటీ ద్వారా పారదర్శకంగా యూనిట్స్ ఎంపిక జరగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారంజిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో రాజీవ్ యువ వికాసం పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకం పై మండల్ లేవల్ కమిటీ ద్వారా పారదర్శకంగా యూనిట్స్ ఎంపిక జరగాలని ప్రభుత్వ నిబంధనల మేరకు రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి నియుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, బిసి వెల్ఫేర్ అధికారి పుష్పలత, ఇ డి ఎస్ సి కార్పొరేషన్ అధికారి సురేష్, మైనారిటీ




వెల్ఫేర్ అధికారి రమేష్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్యలు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనం నడిపిన, వారిని ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తప్పవు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య: మైనర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన అలాగే, వీరిని ప్రోత్సాహస్తూ వాహనాలు అందజేసిన చట్టపరమైన ఇక్కట్లు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా తెలిసి తెలియని వయస్సులోని మైనర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నందున ఇలాంటి ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు చిక్కితే కేసు నమోదు చేసి వాహనం స్వాధీనం చేసుకొవడంతో పాటు వాహనం నడిపినందుకు గాను సదరు మైనర్ను కోర్టులో హాజరు పర్చి న్యాయమూర్తి అదేశాల మేరకు పరిశీలన గృహంకు (అబ్జర్వేషన్ హోం) పంపించడం జరుగుతుందన్నారు. అలాగే వాహన యజమానిగాని లేదా మైనర్ తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేసి వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనం అందజేయడం కూడా నేరమని వాహనదారులు గమనించాలని, ఒక వేళ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వాహనం నడుపుతున్న వ్యక్తితో పాటు వాహన యజమానికి కూడా జరిమానా విధించడం తోపాటు పాటు వాహనం స్వాధీనం చేసుకుంటామన్నారు. ముఖ్యంగా మైనర్లు వాహనం నడుపుతూ ఏదైన ప్రమాదం జరిగి మరణం సంభవిస్తే, మోటార్ వాహన చట్టం అనుసరించి వాహన యజమానికి మూడు సంవత్సరాల జైలు శిక్ష లేదా 25వేల రూపాయల జరిమాన విధించడం జరుగుతుందని. పట్టుబడిన మైనర్లకు 25 సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ ఆర్హత కోల్పోతాడని, పట్టుబడిన వాహనం రిజిస్ట్రేషన్ ఒక సంవత్సర కాలం రద్దు చేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమినరేట్ పరిధిలో గత జనవరి మాసం నుండి ఇప్పటి వరకు 63 మంది మైనర్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన సంఘటనల్లో మొత్తం 35278 కేసులు నమోదు చేసి 12552 వాహనాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు వాహనం అందజేసిన వాహన యజమానులకు 16లక్షల47 వేల రూపాయల జరిమాన విధించడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇకనైన తల్లిదండ్రులు, వాహన యజమానులు మైనర్లకు, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనాలను అందజేసే చిక్కుల్లో పడవద్దని పోలీస్ కమిషనర్ సూచించారు.

# ఆరవ రోజుకు చేరుకున్న అగ్నిమాపక వారోత్సవాలు



పరకాల ,ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణ పరిధిలోని ఆర్ఆర్ ఇండియన్ గ్యాస్ గోదాం నందు శుక్రవారం ఫైర్ అధికారి వక్కల భద్రయ్య ఆధ్వర్యంలో 6వ రోజు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు . గ్యాస్ గోదాం మేనేజర్, సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. అందులో భాగంగా ఫైర్ యాక్టింగ్విషెర్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన సమయంలో వాటిని రిఫిల్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఎలా ఉపయోగించాలని అవగాహన కల్గించారు. వాటర్ హైడ్రెన్స్, స్పింక్లార్లు ఏర్పాటు చేసుకోవాలని ,రేడియం ఎగ్జిట్ సూచికలు అత్యవసర సమయంలో అందరికి కనిపించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. అతి ఉష్ణాన్ని వెలువరించే విదుత్ దీపాలను నియమించి, హాలొజెన్ దీపాలను ఉపయోగించాలన్నారు. అత్యవసర సమయాలలో గోదాము సిబ్బందికి, సెక్యూరిటీకి ఫైర్ స్టేషన్ సమాచారం అందించాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది చారి , డ్రైవర్ గణేష్ ,అగ్ని మాపకులు అజయ్ కుమార్, రాజేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు.



# అగ్గలయ్య గుట్టను సందర్శించిన మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ ,ఏప్రిల్ 18 ,మేజర్ న్యూస్ సూర్య: అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హనుమకొండలోని ప్రముఖ చారిత్రక ప్రదేశం అగ్గలయ్య గుట్టను సందర్శించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మన పూర్వీకుల కృషిని ప్రతిబింబించే వారసత్వ సంపదలను సంరక్షించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు అందించాలన్నది తన లక్ష్యం అన్నారు.

అందుకే కెసిఆర్ హయాంలో అగ్గలయ్య గుట్టకు చారిత్రక ప్రాధాన్యతను గుర్తించి వందల ఏళ్లనాటి జైన విగ్రహాలు కలిగిన గుట్టను రూ. 1.5 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. గతంలో మరుగునపడిన ఈ ప్రదేశాన్ని ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దినందుకు సంతోషంగా ఉందని తెలిపా. తద్వారా అగ్గలయ్య చరిత్రకు గుర్తింపు లభించిందని అన్నారు. అగ్గలయ్య పశ్చిమ చాళుక్యులు, కల్యాణి చాళుక్యుల కాలంలో సేవలందించిన ప్రాచీన వైద్య నిపుణులని ఆయన చేసిన వైద్య సేవలు, పరిశోధనలు మన ప్రాంత చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయని పేర్కొన్నారు.అగ్గలయ్య పేరును మరింత ప్రాచు ర్యంలోకి తీసుకురావడమే లక్ష్యంగా అగ్గలయ్య గుట్ట అభివృద్ధికి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు. జైన సంప్రదాయానికి చెందిన ప్రాచీన జినాలయాలు, విద్యా కేంద్రాలు, వైద్య సేవలకు కేంద్రంగా ఈ ప్రాంతం ఉండేదని,అటువంటి చారిత్రక ప్రదేశాలను గుర్తించి తరతరాల పాటు గుర్తుంచుకునే విధంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు గండ్రకోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంత్ చారి, మూటిక రాజు, బయ్య శోభన్, పులి అర్జున్, రవీందర్, హరికృష్ణ, కొండ బాబు, సమ్మయ్య, జబ్బర్ పాషా, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



## రబీ ధాన్యం బాయిల్ బియ్యం మాత్రమే అవుతాయి

### మిల్లర్ల సమస్యను మంత్రి పొంగులేటికి వివరించిన రైస్ మిల్లర్ అసోసియేషన్

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్): రబీ సీజన్లో వచ్చే దాన్యం బాయిల్ రైస్ మాత్రమే అవుతాయని జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రులకు వివరించారు. రబి సీజన్లో వచ్చేటువంటి సన్నధాన్యం ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటున్న గొప్ప ప్రభుత్వం, ఈ సీజన్లో వచ్చేటువంటి సన్నధాన్యం దొడ్డు ధాన్యం ఏదైనా కూడా బాయిల్ బియ్యం మాత్రమే అవుతాయి ఏదేని ధాన్యం కొంత రా రైస్ అయినా అవి తినడానికి అన్నం సరిగా కాదు. ప్రభుత్వ ఉద్దేశం పేద ప్రజలకు సన్న బియ్యం ఇవ్వాలనే సంకల్పం గొప్పది అయినప్పటికీ అవి అన్నం కాక ప్రభుత్వం, మిల్లర్లు అప్రతిష్ట పాలు కావలసి వస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించగా క్యాబినెట్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, గౌరవాధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, రైస్ మిల్లర్లు అనిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరినాథ్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పై అవగాహన సదస్సు కు హాజరు కావాలి

### ఇందిరమ్మ కమిటీలు హాజరయ్యేలా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలి

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల



నడి కూడ ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశాల మేరకు నడి కూడ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు శనివారం ఇంది రమ్మ ఇండ్ల మంజూరి ని ర్మాణ అవగాహన సదస్సు కు నడికుడ మండలంలోని గ్రామాల ఇందిరమ్మ కమి టీలు గ్రామ స్పెషల్ ఆఫీ సర్స్ తప్పనిసరిగా హాజర య్యేలా పంచాయతీ అధికా రులు చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల పత్రిక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారి నవీన్ కుమార్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవగాహన సదస్సుకు మండలంలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్స్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలని శనివారం ఉదయం 10:30 కు మండలంలోని రైతు వేదిక నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అందరూ హాజరయ్యేలా పంచాయతీ అధికారులే పూర్తి బాధ్యతలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల రెవిన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే నారాయణ హాజరు కావడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల తెలిపారు.

## సింగరేణితో రామప్పకు ముప్పు

### భవిష్యత్తు ప్రమాదాలపై చర్చ...

వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య: సింగరేణి ఓపెన్ కాస్ట్ లకు ప్రభుత్వం అనుమతులు ఇస్తే రాబోయే రోజుల్లో ఎదురయ్యే పర్యవసనాల మూలంగా రామప్ప దేవాలయం కనుమరుగు అయ్యే ప్రమాదం పొంచి ఉందని కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ పాండురంగారావు అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ దినోత్సవం రామప్ప దేవాలయంలో టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు ,మాజీ తెలంగాణ రాష్ట్ర జలవనుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈ ప్రకాష్ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో రామప్ప దేవాలయానికి ఏర్పడనున్న ప్రమాదాల గురించి చర్చించారు,రామప్ప దేవాలయం పరిరక్షనలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. 800 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ములుగు జిల్లాలో ఉండడం మనకెంతో గర్వకారణం అన్నారు.సింగరేణి సంస్థ 300 మీటర్ల లోతు వరకు ఓపెన్ కాస్ట్ నిర్వహించడం మూలంగా తలెత్తే ప్రమాదాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు గతంలో రామప్ప దేవాలయ పరిసర ప్రాంతాల్లో భూకంపాలు వచ్చిన ఆనవాళ్లు కూడా ఉన్నాయన్నారు. సింగరేణి సంస్థ ఇక్కడ తవ్వ కలు చేపడితే రామప్ప సరస్సులో బుంగలు ఏర్పడి రామప్ప కట్ట కూడా తెగి ఆ నీటి మూలంగా దేవాలయంతోపాటు పరిసర గ్రామాలు కూడా మునక గురయ్యే అవకాశం ఉందన్నారు. సింగరేణి సంస్థ రామప్ప దేవాలయ పరిసరాల్లోకి పనులు పెట్టకుండా ప్రభుత్వం పర్మిషన్లు ఆపి ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప దేవాలయాన్ని కాపాడేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ దేవ ప్రతాప్, ప్రొఫెసర్ సాంబయ్య, ప్రొఫెసర్ గణపతి, రామప్ప పరిరక్షణ సమితి అధ్యక్షులు రామ్మోహన్రావు,మాజీ (నిట్ వరంగల్ ప్రొఫెసర్ జి ఆర్ సి రెడ్డి), శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కాపు సారాయి కేంద్రాలపై పోలీసుల దాడులు

### నలుగురిపై కేసు నమోదు

### కాపు సారాయి కాసిన అమ్మిన చర్యలు తప్పవు పసర ఎస్ఐ అచ్చ కమలాకర్

గోవిందరావుపేట, ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్ సూర్య): నిషేధిత కాపుసారాయి (గుడుంబా) తయారుచేసిన అమ్మిన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ హెచ్చరించారు. శుక్రవారం గోవిందరావుపేట మండలంలోని పాపాయ్య పల్లి, రాంనగర్, మాన్య తండా గ్రామాలలో కాపు సారాయి కేంద్రాలపై పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ తన సిబ్బందితో కలిసి మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా నాటు సారా తయారు చేసిన, విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని పేర్కొన్నారు. గోవిందరావుపేట మండలంలో విశ్వసనీయ సమాచారం మేరకు రాంనగర్, మాన్య తండా, పాపాయ్య పల్లి గ్రామాలలో తన సిబ్బందితో కలిసి నాటు సారా తయారీ కేంద్రాలపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 25 లీటర్ ల నాటు సారా, 500 లీటర్ ల బెల్లం పానుకం స్వాధీనం చేసుకొని నలుగురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కమలాకర్ పేర్కొన్నారు. అదే విధంగా గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించి గుడుంబా, గంజాయి పై యువతకు అవగాహన కల్పించారు.



# వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

**చిన్నారులు,వృద్ధులు ఎండలో తిరగొద్దు**

**ఉపాధి కూలీలు,రైతులు ఉదయం 11 లోపు పనులు ముగించాలి**

**ద్రవ పదార్థాలు ఎక్కువ తీసుకోవాలి**

**35- 40 డిగ్రీల వరకు నమోదవుతున్న ఉష్ణోగ్రతలు**

**జాగ్రత్తలు పాటించకపోతే వడదెబ్బకు గురయ్యే అవకాశం**

**గీసుగొండ మండల వైద్యాధికారిణి - డాక్టర్ ఎం.శౌర్య శరణ్య**

గీసుగొండ ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ (సూర్య) గత 10 రోజులనుండి ఎండలు



మండి పోతున్నాయి.35- 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి సమయంలో జాగ్రత్తలు పాటించకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదముందని గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారిణి డాక్టర్ శౌర్య శరణ్య తెలిపారు.ఎండ వేడిమి పెరుగుతుండడంతో జ్వరం,తలనొప్పి వాంతులు,విరేచనాలతో బాధపడుతున్న వారు ఆసుపత్రికి వస్తున్నారని, ప్రజలు బయటికి వెళ్లే సమయంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో రైతులు,ఉపాధి హామీ కూలీలు ఉదయం 11 గంటల లోపు పనులు ముగించుకోవాలని,తప్పనిసరి పరిస్థితుల్లో ఎండలో బయటికి వెళ్లాల్సి వస్తే గొడుగు,టోపీ,తెల్ల రుమాలు ధరించాలన్నారు. గర్భిణులు,బాలింతలు,10సంవత్సరాల పిల్లలు,60సంవత్సరాలు పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తరుచూ ద్రవపదార్థాలు తీసుకోవాలి



**రోజు కనీసం 4 లీటర్ల నీరు తీసుకోవాలి.**

ఫ్రూట్ జ్యూస్,కొబ్బరి నీళ్ళు,ద్రవశాతం ఎక్కువ ఉండే పుచ్చకాయ,బత్తాయి, సంత్రాలు,ద్రాక్ష ఎక్కువ పొటాషియం కలిగిన అరటి పండ్లు తీసుకోవాలి.వీలైనంతవరకు టీ, కాఫీ, మద్యం, తీపి పదార్థాలు అధిక ప్రొటీన గల ఆహారం,ధూమపానం,కూల్డ్రింక్స్,సోడా,ఎక్కువ కారం, మసాలాలతో ఉన్న ఆహారం తీసుకోవద్దని తెలిపారు.

**వడదెబ్బ తగిలితే తీసుకోవల్సిన జాగ్రత్తలు**

వడదెబ్బ తగిలిన వారికి ముఖంమీద, శరీరంపై చల్లటి నీటితో తుడవాలి. గ్లాసుడు నీటిలో నిమ్మరసం,చిటికెడు ఉప్పు కలిపి తాగిస్తూ ఉండాలి.శరీరం మీద ఉన్న దుస్తులను వదులు చేసి విశ్రాంతి తీసుకోవాలి.ఓఆర్ఎస్ ద్రవాన్ని తాగించాలి.



# సహజీవనానికి సహకరించడం లేదని.!

**- అత్తను చంపి కోడలిపై నెట్టేసే ప్రయత్నం విఫలం**

**- ఫింగర్ ప్రింట్ ద్వారా నిందితున్ని కనుగొన్న పోలీసులు**

**- వీడిన ఆదివారం పేట వృద్ధురాలి హత్య మిస్టరీ**

**- నిందితుడి అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు**

**- వివరాలు వెల్లడించిన కాటారం సిఐ నాగార్జున రావు**

కాటారం , ఏప్రిల్ 18, మేజర్ సూర్య న్యూస్: తనతో సహజీవనం గడిపిన మహిళ తనకు దూరంగా ఉంటూ.. తనను పట్టించుకోకపోవడంతో ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలని దురుద్దేశంతో తన అత్తను చంపి కోడెలిపై నిట్టేసే ప్రయత్నం చేసి ఓ వ్యక్తి పోలీసుల చేతికిచ్చికి కటకటాల పాలయ్యాడు. శుక్రవారం కాటారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో కాటారం సిఐ నాగార్జున రావు నిందితుడి అరెస్టు చూపి హత్యకు గల కారణాలను వివరించారు.కొమురం బీమ్ అసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం బారే గుడా గ్రామానికి చెందిన మురళి శివ అనే వ్యక్తికి కాటారం మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన ముల్కల శ్రీలత అనే మహిళతో పరిచయం ఏర్పడింది. వాళ్ళు ఇద్దరు కలిసి కాగజ్ నగర్ లో 3 మాసాల పాటు సహజీవనం చేశారు. తరువాత నిందితుడు శివ వేదింపులు భరించలేక శ్రీలత అతన్ని వదిలి కాటారం మండలం ఆదివారంపేట కు వచ్చింది. తరువాత నిందితుడు శ్రీలత ను ఎలాగైనా కలువాలనే ఉద్దేశంతో ఆదివారంపేటకి వచ్చి శ్రీలతను పలు మార్లు కలుద్దాం అని అడుగగా ఆమె నిరాకరించినది, అందుకు నిందితుడు కక్ష్య సాధింపు చర్యల్లో శ్రీలత వాళ్ళ అత్త ని చంపితే ఆస్తి కోసమే శ్రీలత ఆమె ను చంపింది అని ఆ కేసు ఎలా అయిన శ్రీలత మీదకే వస్తుందని, ఆమెను ఏ రకంగా అయిన కేసు లో ఇరికించి జైలు కి పంపాలనే ఉద్దేశంతో ఈ నెల 12న రాత్రి




సుమారు 10:30 గంటలకు నిందితుడు శివ అనుకున్న ప్రకారమే మృతురాలి ఇంటికి వెళ్లి, ఆమె నిద్రపోతున్న సమయంలో ఆమెను చంపాలనే ఉద్దేశం తో అక్కడ సెల్ఫ్ లో ఉన్న గొడ్డలి తో మరలేసి ఆమె తలపై పలుమార్లు చనిపోయే వరకు కొట్టిగా, మంచంలోనే రక్తం కారుతూ మృతురాలు చనిపోగా, నిందితుడు ఘటన స్థలం నుంచి, గొడ్డలి అక్కడే పడేసి పారిపోయాడు. నమ్మదగిన సమాచారం మేరకు కాటారంలోని పత్తి మిల్లు వద్ద అదుపులోకి తీసుకుని విచారించి, అరెస్ట్ చేసి నిందితుడినీ రిమాండ్ కు తరలించడం జరిగింది. కాగా క్లోస్ టీం ద్వారా వెలి ముద్రాలను సేకరించిన పోలీసులు వాటి ఆధారంగా నిందితుడిని కనుగొన్నారు. ఈ కేసును చేధించిన కాటారం డి.ఎస్.పి రాం మోహన్ రెడ్డి, సిఐలు నాగార్జున రావు, రాం చందర్ రావు, ఎస్సైలు అభినవ్, శ్రీనివాస్ , పోలీస్ సిబ్బందిని ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు


గణపురం రూరల్ ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన నారగాని మాధవి,శ్రీధర్ గౌడ్ ల కుమార్తె అమూల్య ,శ్రీకాంత్ గౌడ్‌ల వివాహ వేడుకకు హాజరై శుక్రవారం బిఆర్ఎస్ నేతలు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మండల శాఖ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్,బబ్లుగౌడ్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



గణపురం రూరల్ ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన నారగాని మాధవి,శ్రీధర్ గౌడ్ ల కుమార్తె అమూల్య ,శ్రీకాంత్ గౌడ్‌ల వివాహ వేడుకకు హాజరై శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గణపురం మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి ముత్యాల రాజయ్య, మండల యూత్ నాయకులు పోశాల మహేష్ గౌడ్, రాజ్ పురోహిత్ గణేష్ తదితరులు ఉన్నారు.

## కోతుల దాడిలో వృద్ధురాలు మృతి



రాయపర్తి, ఏప్రిల్ 18(మెజర్ న్యూస్ సూర్య): మండలంలోని పేర్కవేడు గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. మండలంలోని పేర్కవేడు గ్రామానికి చెందిన దురిశెట్టి మల్లమ్మ (72) కోతులు దాడి చేయడంతో వృద్ధురాలు తీవ్ర గాయాలతో మృతి చెంది ంది. వృద్ధురాలికి కుమారుడు, నలుగురు కూతుర్లు ఉండగా కుమారుడు హైదరాబాదులో నివసిస్తున్నాడు.గ్రామంలో వృద్ధురాలు ఒంటరిగా నివసిస్తుంది. గత వారం రోజుల క్రితం వేడి నీళ్లు పట్టుకొని స్నానానికి వెళ్తున్న క్రమంలో బాత్రూం లో వృద్ధురాలి మీద కోతులు ఒకసారిగా దాడి చేశాయి.కోతుల దాడితో పాటు, వేడినీళ్ల మీద పడి తీవ్ర గాయాలు కావడంతో బంధువులు చికిత్స నిమిత్తం వరంగల్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ఆస్పత్రి నుండి ఇంటికి వచ్చిన వృద్ధురాలు గురువారం రాత్రి మృతి చెందింది.వృద్ధురాలు మృతి తో వారి కుటుంబంలో తీవ్ర విశాదాచాయలు అలుముకున్నాయి.

# కమ్యూనిటీ మీడియేటర్లు సమాజశాంతికి పాటుపడాలి



మొదటి పేజీ తరువాయి..

మూడు రోజుల శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభించిన సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జస్టిస్ సుజోయ్ పాల్ మాట్లాడుతూసమాజంలో వ్యక్తుల, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి, సమాజ ప్రశాంతతకు కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఏ వివాదమైనా, ఒక వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తుల సమూహాల మధ్యనో ఏర్పడుతుందని, అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారని, అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు మధ్యవర్తులుగా వారికి నచ్చచెప్పినట్లయితే వివాదాలు సహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని, ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్ విధానమన్నారు. మొదటిసారిగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో ఈ విధానం విజయవంతం అయ్యిందని, సమాజంలోని కమ్యూనిటీ పెద్దలు కోర్టుల దాకా రాకుండా వేల సంఖ్యలో వివాదాలను పరిష్కరించారన్నారు. అనంతరం ఈ విధానం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కూడా విజయవంతమైందన్నారు. అయితే 2023వ సంవత్సరంలో వచ్చిన మీడియేషన్ చట్టం ఈ విధానానికి చట్టబద్ధత కల్పించిందన్నారు. ముఖ్యంగా గత కొన్ని దశాబ్దాలుగా భార్యాభర్తల మధ్య తగాదాలు, తల్లిదండ్రులు, పిల్లల మధ్య తగాదాలు స మాజంలో పెరిగిపోతున్నాయని వీటికి కమ్యూనిటీ మీడియేషన్ చక్కటి పరిష్కారం అన్నారు.ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం, ఇంటిలో సర్ది చెప్పే పెద్దలు లేకపోవడం భార్యాభర్తల మధ్య అహంకార భావజాలంతో వివాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని, వీటిని తొలి దశలోనే సమాజ కమ్యూనిటీ పెద్దలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయస్థానాల్లోని కేసుల్లో, ఇరుపక్షాలలో ఒకరు గెలిస్తే మరొకరు పైకోర్టుకు వెళ్తారని కానీ కమ్యూనిటీ మీడియేషన్ విధానంలో వివాదం పరిష్కారమైతే వ్యక్తులే కాకుండా కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని, ఇటువంటి గురుతర బాధ్యతను పెద్దలు తమ భుజస్కంధాల మీద వేసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్ లో ఒక విశ్రాంత వైస్ ఛాన్సలర్ కమ్యూనిటీ మీడియేటర్ గా సాధించిన విజయాలను వివరిస్తూ, కలహిస్తున్న భార్య భర్తలకు ఒక తండ్రి లాగా, తాత లాగ నచ్చచెప్పి వారిని కలిపినట్లు ఆయన చెప్పారన్నారు. అనంతరం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి మాట్లాడుతూ నిజామాబాద్ కామారెడ్డి హైదరాబాద్ లో ఈ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు విజయవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఈనెల 7న కామారెడ్డి లో ఒకేసారి 12 కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ,హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, సి.హెచ్. రమేష్ బాబు, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టులోని న్యాయమూర్తులు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు న్యాయమూర్తులు ఎం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే న్యాయ సేవా సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, ఏప్రిల్ 18 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వరంగల్ 11 వ డివిజన్ లో ఎం.పి ల్యాడ్ నిధులతో 15 లక్షల రూపాయలతో రంగంపేట సిసి రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ ఎం.పి. కడియం కావ్యాతో కలిసి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అన్నారు. చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణం చేపడుతామని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని పేర్కొన్నారు.మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సాగుతుందని అన్నారు . ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, నాయకులు మహమ్మద్ సమద్, సయ్యద్ అజ్గర్, మాడిశెట్టి రాజ్ కుమార్, గద్దల శివ ప్రసాద్, గన్నారపు కమల్, రమేష్, క్రాంతి, పవన్, మాలతి, సుభద్ర, మహేష్, నిర్మల, ఝాన్సి తదితరులు పాల్గొన్నారు,.





# నాయుడు గారి కుండ బిర్యాని రెస్టారెంట్ ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ, ఏప్రిల్ 18 ,మేజర్ న్యూస్ సూర్య: సుబేదారిలోని నాయుడు గారి కుండ బిర్యాని రెస్టారెంట్ 36వ బ్రాంచ్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులను ఎంపీ ప్రత్యేకంగా అభినం దించారు. అనంతరం ఎంపీ డా.కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినప్పుడే అందరి మన్ననలు పొందవచ్చునని అన్నారు. ప్రజలు తమ దైనందిన జీవితంలో భాగంగా వారంలో ఒక సారైనా కుటుంబంతో కలిసి రెస్టారెంట్ కు వస్తారని, వారిని దృష్టి లో ఉంచుకుని నాణ్యమైన రుచికరమైన భోజన సేవలు కల్పించాలన్నారు. అలాగే రెస్టారెంట్ వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వాసుపత్రిలో పాపమృతికి కారకులైన వైద్యులపై చర్యలు తీసుకోవాలి

**పసిపాప చనిపోతే ఆ కుటుంబాన్ని పరామర్శించరా?**

**మాజీ జడ్పీ చైర్మన్ , బీఆర్ఎస్ నాయకురాలు బడే నాగ జ్యోతి**



ములుగురూరల్, ఏప్రిల్ 18 ( మేజర్ న్యూస్ సూర్య) : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో డెలివెరీలో శిశువు మృతికి కారకులైన వైద్యులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జ్ బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో పసిపాప మృతి చెందిన విషయం తెలుసుకున్న నాగజ్యోతి ఆస్పత్రికి చేరుకొని బాధితులను పరార్శించారు. జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న మంత్రుల బృందం ఆస్పత్రిలో పసిపాప మృతి చెందిన విషయం తెలిసినా వారిని పరామర్శించకుండా వెళ్ళారని ఆమె విమర్శించారు. ములుగు జిల్లాలో ఏం అభివృద్ధి సాదించారని హంగులు, ఆర్బాటాలు చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. జిల్లాల పర్యటనలే కాదు.. ప్రభుత్వాసుపత్రులను కూడా మెరుగుపరిచి పేదలక మంచి వైద్యం అందించాలని నాగజ్యోతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏలు, పిఆర్సి వెంటనే ప్రకటించాలి

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి




వరంగల్ ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ (సూర్య)పెండింగ్ లో ఉన్న డి.ఏ లు,పి ఆర్.సి ని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని టి.ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కార్యాలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ అధ్యక్షతన జరిగిన టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి పథకంలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు పదివేల మంది సభ్యులుగా చేరారని, దీనిలో చేరిన వారికి సాధారణ లేదా ప్రమాదవశాత్తు మరణించిన వారికి విరాళాలు సేకరించి ప్రతి కుటుంబానికి ఆరు లక్షల రూపాయల చొప్పున ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 37 మంది ఉపాధ్యాయులకు 2 కోట్ల 22 లక్షల రూపాయలు సంబంధిత కుటుంబాలకు అందజేశామని అన్నారు '.ఒక్కరి కోసం అందరం ---అందరి కోసం ప్రతి ఒక్కరం 'అనే నినాదంతో ఉపాధ్యాయులను ఆదుకోవాలని టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి ఏర్పాటు చేసిందని ,దీనివల్ల



నష్టపోయిన కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో డిఏలు ప్రకటిస్తామని ,పిఆర్సి అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి ఇప్పుడు ప్రభుత్వ ఏర్పడి 17 నెలలు గడిచిన గాని ఇప్పటివరకు ప్రకటించకపోవడం శోచనీయమని అన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీ నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులు,రిటైర్ అయిన ఉపాధ్యాయుల యొక్క పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే సంబంధిత ఉపాధ్యాయుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. మరో అతిథి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని ,పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు,యూనిఫారమ్స్ వెంటనే పంపిణీ చేయాలని,స్కూల్ గ్రాంటును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర కార్యదర్శి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ పథకంలో చేరిన ఉపాధ్యాయులు ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయించుకోవాలని ,పథకం చివరినాటికి అందరు కొనసాగాలని అన్నారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే రంజిత్ కుమార్,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుజనప్రసాద రావు, కుటుంబ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ వి వెంకటేశ్వరరావు, హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,సిహెచ్ రవీందర్ రాజు, పెండం రాజు,సీనియర్ నాయకులు బద్దం వెంకటరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్,జిల్లా కోశాధికారి రవూఫ్ ,జిల్లా కార్యదర్శులు నామోజు శ్రీనివాస్, పాక శ్రీనివాస్, డి సమ్మక్క, కే రవీందర్, కె రమేష్,తాబెటి కుమారస్వామి,జి విజయ్,పోషాల కుమారస్వామి,ఇ రాజిరెడ్డి, డి రవీందర్,రాయబోస్, అరవిందు కుమార్,మల్లేశం,వి మహేష్, మల్సూర్, కిశోర్,చంద్రశేఖర్,రేణుక, సుస్మిత, శైలజ,నాగవెల్లి కుమారస్వామి, నీలాద్రి, వి కొర్నెల్,అశోక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

---

### విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో

## ఘనంగా గుడ్ ఫ్రైడే ఆరాధన



కేసముద్రం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ లో గల విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే ఆరాధన జరుపుకున్నారని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పిల్లి కుమారస్వామి తెలిపారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఈ భూమికి నట్టు నడుమున ఉన్నటువంటి ఇశ్రాయేలు దేశంలోని బెత్లేహేము గ్రామంలో మరియమ్మ అనబడే కన్యక గర్భం ద్వారా ఈ లోకానికి వచ్చి మానవుల పాప విమోచన కొరకు తన పరిశుద్ధమైన రక్తాన్ని చిందిస్తానని ముందుగానే ప్రపంచంలోని చాలా మత గ్రంథాల ద్వారా ప్రకటింపజేసి వాటి నెరవేర్పుగా ఏసు ప్రభువు వారు ఈ భూమి మీద నరుడిగా పుట్టి పరిశుద్ధుడిగా జీవించి మానవుల పాప విమోచన కొరకు తన పరిశుద్ధమైన రక్తాన్ని చిందించాడనికే వచ్చాడని, యేసుక్రీస్తు సిలువ లో చేసిన యజ్ఞం వలననే మానవజాతికి పాప క్షమాపణ దొరికింది కనుకనే క్రైస్తవులందరూ ఏసుక్రీస్తు చనిపోయిన రోజున శుభదినముగా జరుపుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా సిలువపై యేసు క్రీస్తు పలికిన మాటలు ధ్యానం చేసి కీర్తనలు ఆలపించి ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో పిల్లి సరిత, డోలి రాములు,పూస వెంకటేశ్వర్లు,అంజయ్య , యాకాంబ్రం,దాసరి యాకాంబ్రం, చేతి సంతోష్,పిల్లి రాము, వేణు, దయాకర్, పవన్, ప్రశాంత్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

---

# వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

### పోయింది అధికారం మాత్రమే..

### ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే

### బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగ జ్యోతి



ములుగు రూరల్, ఏప్రిల్ 18 ( మేజర్ న్యూస్ సూర్య) : ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జ్, మాజీ జెడ్పీచైర్మన్ బడేనాగజ్యోతి పిలుపునిచ్చారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి నాగజ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోయింది అ. దికారం మాత్రమేనని, ప్రజల గుండెల్లో ఇంకా గులాబీ జెండానే ఉన్నదన్నారు. బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఓరుగల్లులో ఈనెల 27వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు ములుగు నియోజకవర్గం నుండి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు భారీగా తరలిరావాలని నాగజ్యోతి కోరారు. ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే సభలు నిర్వహించిన సత్తా బిఆర్ఎస్ పార్టీకి ఉన్నదని, కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుం టామని వారికి భరోసాగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, బిసి సెల్ అధ్యక్షులు రాసమల్ల సురేందర్, జిల్లా యూత్ అధ్యక్షుడు కోగిల మహేష్, మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శీను, ములుగు టౌన్ అధ్యక్షుడు చెన్న విజయ్, వేల్పుల సత్యం, ముడతనపల్లి మోహన్, వాంకుడోత్ రాందాస్, గండి కుమార్, గొర్రె సమ్మయ్య, ఆదిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజా సమస్యలను పరిష్కరించడంలో

# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

### బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

రాయపర్తి, ఏప్రిల్ 18( మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్రంలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మూనవత్ నర్సింహా నాయక్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలకు నమ్మి ప్రజలు గెలిపిస్తే ఒక్క హామీ పూర్తి చేయలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యే లు అందరు అసంతృప్తి తోనే ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ దొంగ హామీలకు మోసపోయామని ప్రజలు మదనపడుతున్నారని అన్నారు.ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో జరిగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మండల ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు, మాజీ ఎంపీపీ జి నుగు అనిమిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి,ఎస్ ఆర్ ఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ జెడ్పిటిసి భూక్య క్రాంతి, మాజీ సర్పంచులు గారే నర్సయ్య, భువనగిరి ఎల్లయ్య మాజీ ఎంపీటీసీ ఐత రాౘందర్, మండల శ్రీధర్ కత్తి సోమన్న రాంపల్లి రాజయ్య ముద్రబోయిన సుధాకర్, చందు రాము,తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన కీర్తి రెడ్డి

శాయంపేట, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొత్త గట్టు సింగారం గ్రామానికి చెందిన గంగుల పుష్పమ్మ, ఏంబటి తిరుపతి తో పాటు కొప్పుల గ్రామానికి చెందిన తోట లింగమూర్తి కుటుంబాలను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి తన ప్రకాడ సానుభూతిని తెలియజేశారు. సందర్భంగా ఆమె వెంట రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ రాయరాకుల మొగిలి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవి కిరణ్, మండల పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, నాయకులు ఉప్పు రాజు, ఏర్ర రాకేష్ రెడ్డి, మేకల సుమన్, గొండ శీను, కోమటి రాజశేఖర్, భాస్కర్ రెడ్డి, కడారి చంద్రమౌళి, పైడి తదితరులు ఉన్నారు.



# దేవాదుల గురించి పల్లా రాజేశ్వర్ రెడ్డికి కొస మొదలు తెలియదు

### జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మారుజోడు రాంబాబు




స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్18,మేజర్ న్యూస్(సూర్య):దేవాదుల గురించి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కొస మొదలు తెలియదని జనగామ జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మెన్ మారుజోడు రాంబాబు అన్నారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యలయంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంబాబు మాట్లాడారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇటీవలే ఒక బహిరంగ సవాల్ విసిరారన్నారు.తనపై బీఆర్ ఎస్ వాళ్ళు చేస్తున్న గాలి ఆరోపణలు నిరూపిస్తే తాను గులాంగిరి చెయ్యడానికి సిద్ధమని నిరూపణ చెయ్యని యెడల పల్లా రాజేశ్వర్ రెడ్డి,తాటికొండ రాజయ్య తనవద్ద గులాంగిరి చెయ్యడానికి సిద్ధమా అని అన్నారని పేర్కొన్నారు. కడియం విసిరిన సవాల్ ని స్వీకరించకుండా, ఎక్కడ రైతులు తరిమికొడు తారో అని నేటికీ ఆ గ్రామానికి వెళ్లలేని వాళ్ళు చీము నెత్తురు లేని పల్లా, రాజయ్యలు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.రాజయ్య మీద కేసీఆర్ కు నమ్మకం పోయిందని, ప్రజల నుండి రాజయ్య కు వ్యతిరేకత ఉందనే గమనించి తోడుదొంగలను ఒకటి చేసారని ఎద్దేవా చేశారు. తనను గెలిపించి న జనగామ ప్రజలని వదిలేసి పల్లా రాజేశ్వర్ రెడ్డి స్టేషన్ఘనపూర్ నియోజ కవర్గంలో కుట్ర రాజకీయాలు చేస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మీకు దమ్మంటే ఆరోపణలు నిరూపించండి లేదంటే ఇంకా అలానే మాట్లాడితే మిమ్మల్ని గ్రామాల్లో తిరగనించే పరిస్థితి ఉండదని హెచ్చరించారు.నీతి నిజాయితికి మారుపేరు కడియం శ్రీహరి అని అందుకే పార్టీమారినా నియోజకవర్గ ప్రజలు ఆయనను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారనిర పేర్కొన్నారు. 2004 కంటే ముందు దేవాదులకు శిలాఫలకం వేసింది కడియమని ఆతరువాత 2006 లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పనులు మొదలయ్యా యని అన్నారు. రాజయ్యకు చేతగాక పక్క నియోజకవర్గం నుంచి పల్లాను పిలిపించి 90 ఏళ్ళ మహిళ గురుంచి మాట్లాడించడం సిగ్గు చేటన్నారు.బాధ్యత గల ఎమ్మెల్యే పదవిలో ఉన్నటువంటి పల్లా మతి భ్రమించి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.ఇటువంటి వెధవలకు రోజులు దగ్గరపడ్డాయని కడియంకు ఉన్న మంచి పేరు తమకు లేదని అవాకులు చెవాకులు పేలుతున్నారని అన్నారు.మండలాధ్యక్షుడు శిరీష్ రెడ్డి మాట్లాడుతూ రాజయ్యకు,పల్లాకు ఎమ్మెల్యే కడియం పలుమార్లు చెప్పిన అర్థం కావడం లేదని ఆయన విసిరిన సవాల్ ను స్వీకరించకుండా పనికి మాలిన చెత్త మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.రాజయ్యను నియోజకవర్గ ప్రజలు పట్టించుకోక పోవడంతో పిచ్చి లేసి మాట్లాడుతున్నాడని వ్యాఖ్యానించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజకవర్గాన్ని చూసుకోక ఇక్కడ పెత్తనం,రాజకీయం చేసుడేందని ప్రశ్నించారు. ఎల్లా మాట్లాడేభాష మార్చుకోవాలని అభివృద్ధిలో సహకరించాలి తప్ప ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు.ఈ సమావేశంలో మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, చిల్పూర్ మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్,బ్లాక్ కాంగ్రేస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు,మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని, మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు,పురుమాని రజాక్ యాదవ్,జిల్లా సీనియర్ నాయకులు కుందూరు వెంకట్ రెడ్డి,నాగరబోయిన యాదగిరి,కొలిపాక సతీష్,అంబటి కిషన్ రాజు,యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాపోలు శివ చరణ్ రెడ్డి,మాజీ మండలాధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన




బయ్యారం:ఏప్రిల్. 18.మేజర్ న్యూస్ సూర్య వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ముస్లింలు,మైనారిటీ సంఘాలు శుక్రవారం శాంతియుత నిరసనలు తెలిపాయి.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు.ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించి సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ వక్ఫ్ బోర్డు గతంలో వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించింది, దీనిని ముస్లిం సమాజం, వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే "తిరోగమన చర్య"గా పేర్కొంది. ఈ బిల్లు వక్ఫ్ బోర్డు స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తుందని, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని వారు ఆరోపించారు. సవరించిన వక్ఫ్ చట్టంలోని అతిపెద్ద నిబంధన ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో, చేర్చడంపై ప్రధానంగా ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ చర్య వలన ముస్లింలు తమ మతాన్ని ఆచరించే స్వేచ్ఛను దెబ్బతీస్తుందని వారు ఆరోపిస్తున్నారు ఇదే విషయం సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి నల్ల చట్టాలను తీసుకువచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని వారు విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ షరీఫ్, షేక్ బాబా, షేక్ ఖాసిం పీరా, షేక్. జిలాని, షేక్ యాకుబ్ పాషా(మటన్ ), షేక్ యాకుబ్ పాషా(యల్. ఐ. సి ), షబ్బీరుద్దీన్, మహమ్మద్ గౌస్, షేక్ బడా సయ్యద్, మహమ్మద్ సలీం, షేక్ లతీఫ్, సయ్యద్ మౌలా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్



ఇనుగుర్తి, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని ఇనుగుర్తి, చిన్ననాగారం, చిన్న ముప్పారం గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయం సహకారం సంఘం మరియు ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించి,మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 రూపాల బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు.అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు.వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పిఎసిఎస్ మరియు మార్కెట్ డైరెక్టర్లు, అధికారులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను చల్లా పరామర్శ..



నడి కూడ ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండల కేంద్రంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన వాంకే రాజేశ్వరరావు మరియు దుప్పటి శ్రీదేవి కుటుంబాలను శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. వీరి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చందు మాజీ సర్పంచ్ రవీందర్ రావు పరకాల మాజీ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి సీనియర్ నాయకులు మల్లారెడ్డి వేణు వెంకన్న మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- వార్తలతో పాటుగా ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి**

**- సీనియర్ జర్నలిస్టు లచ్చన్నను పరామర్శించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్**



మరిపెడ,ఏప్రిల్ 18,మేజర్ న్యూస్(సూర్య):సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా ఉన్న జర్నలిస్టులు వార్తా సేకరణలతో పాటుగా ఆరోగ్యం పై కూడా శ్రద్ధ వహించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రు నాయక్ అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చయ్యను శు క్రవారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకుని విచార వ్యక్తం చేశారు.స్వతహాగా వైద్యుడు కావడంతో రిపోర్ట్స్ చూసి విశ్రాంతి తీసుకోవాల్సిందిగా సూచించారు.జర్నలిస్టులు సమాచార సేకరణతో పాటుగా విధిగా ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని, లచ్చయ్య త్వరగా కోలుకొని తిరిగి ప్రజలకు వారి వార్త సేవలు అందించాలని ఆకాంక్షించారు.అనంతరం ఖర్చుల నిమిత్తం రూ.5వేలు లచ్చయ్యకు అందించారు. ఆయన వెంట మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్,మండల నాయకులు గండి రమేష్,మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా,ప్రధాన కార్యదర్శి రాంపల్లి వీరాంజి, ప్రెస్ క్లబ్ సభ్యుడు బోడపట్ల వెంకన్న,కాంగ్రెస్ యువ నాయకులు శ్రీను,కాంగ్రెస్ పార్టీ మరిపెడ యూత్ ఉపాధ్యక్షులు జాటోతు సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ (సూర్య): శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ చొరవతో సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రు గూడెంలో గోలి గోపాల్ పాస్టర్ ఇంటి ముందు నుంచి ముత్యాలమ్మ గుడి వరకు నూతన సిసి రోడ్డు పనులను మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ కొబ్బరి కాయ కొట్టి సిసి పాలన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి.మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. బ్లాక్ కాంగ్రెస్ ప్రతినిధి. మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్. టౌన్ కార్యదర్శి సూర శ్రీను. మండల కాంగ్రెస్ నాయకులు ఓర్సు రాజేందర్. రాసమల్ల రాములు. పేరాల సురేందర్. గోనే శోభన్. మటన్ కుమార్. సారంగపాణి.ఓర్సు శ్రీను.హుసేన్.ఓర్సు సూరయ్య. నాగేల్లి వీరస్వామి.మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చప్పట్ల రాము. సలీం. బెజ్జం మధుకర్. అరకాల కళ్యాణ్. గోలి డానియల్ పాల్. ఏదుల ముక్తేశ్వర్. కురింద కళ్యాణ్. తదితరులు పాల్గొన్నారు..

## మే డే ను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



పాలకుర్తి ఏప్రిల్ 18మేజర్ న్యూస్ (సూర్య)మే ఒకటో తారీకు నాడు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో సిపిఎం సిఐటియు జెండాలు ఆవిష్కరించాలని మేడే కార్యక్రమంలో కార్మికులు, రైతాంగం, కూలీలు, ప్రజలందరూ పాల్గొని మేడే ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం పాలకుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎదునూరి మదార్ అధ్యక్షత వహించగా కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పురుడు పోసిన పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో మేడే కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించాలన్నారు.పాలకుర్తి నియోజకవర్గం కమ్యూనిస్టు ఉద్యమానికి పుట్టిన ఊరుగా ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఈ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ ఎర్రజెండా చేత పట్టుకొని నైజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని తుంగలో తొక్కి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా నినాదాలు చేస్తూ. నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్నారని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ. మరోవైపు ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలపై భారాలు వేస్తున్నారని. రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడం. దళితులకు. గిరిజనులకు రక్షణ లేకుండా కేంద్ర ప్రభుత్వం పాలన నిరసిస్తూ దేశవ్యాప్తంగా మేడే కార్యక్రమం నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, కమిటీ సభ్యులు సోమసత్యం, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, బాణాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహం

### ముట్టుకుంటే ప్రాణ త్యాగానికైనా సిద్ధం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 18(మేజర్ న్యూస్ సూర్య):ఎల్కతుర్తి మెదక్ జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ బొల్లంపల్లి రాజు (కాంతారావు) అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఈ ప్రాంతంలో దిక్సూచిగా ఉందని, గొప్ప ఉద్యమాలకు కేంద్రంగా ఉందన్నారు. నియోజకవర్గానికి చెందిన ఇద్దరు మంత్రులు స్పందించి విగ్రహం చుట్టూ సుందరికరణ పనులు చేయించాలని విజ్ఞప్తి చేసారు. ఎట్టిపరిస్థితుల్లోనూ విగ్రహం తొలగిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. దళిత, బహుజన, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు తరలింపు అంశంలో స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, నాయకులు మాడుగుల బాబు, బుసుమల్ల రాజు, తూముల స్వామి, మాడుగుల అజిత్, తాడూరి చిరంజీవి, రాజయ్య, అశోక్, తాళ్లపల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ భోగ్ భండారో విజయవంతం చేయాలి

### - ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్



మరిపెడ,ఏప్రిల్ 18,మేజర్ న్యూస్(సూర్య):ఈ నెల 20వ తేదీన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రలోని నిర్వహించే సద్గురు సంత్ సేవాలాల్ భోగ్ భండారో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ పిలుపునిచ్చారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింసా వాదిగా,సమాజంలో చైతన్యం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అన్నారు.జీవ హింస వ్యతిరేకంగా ప్రజలంతా ఏకదాటిపై ఉండాలని కోరిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా బోగ్ భండారో కార్యక్రమానికి గుర్తింపునిచ్చి నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఆదివారం 20వ తేదీన ఉదయం 9 గంటలకు ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడుతోందన్నారు. ఈ పండుగకు నియోజికవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్య లో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీను,యువ నాయకులు శ్రీను,మరిపెడ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు జాటోతు సురేష్, తదితరులున్నారు.

# అడవి జంతువులను వేటాడే వ్యక్తిపై కేసు నమోదు.






### -బయ్యారం ఫారెస్ట్ రేంజి అధికారి సువర్చల

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ 18.బయ్యారం రిజర్వ్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని, బాలోజిపేట అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడి, ఉచ్చులతో వాటిని చంపి మాంసాన్ని విక్రయించే బాలాజీ పేట గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి సువర్చల శుక్రవారం మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా డిఆర్ఓ ఉమారాణి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ ప్రాంతంలోని అటవీ జంతువులను వేటాడుతూ, వాటిని చంపి విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో, ఈ నెల 17న అటవీ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి వలపన్ని పట్టుకొని అటవి జంతువుల సంరక్షణ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైన అటవి జంతువుల ను, వేటాడి చంపితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అడవిని రక్షించి,అడవి జంతువుల సంరక్షణ చేయడంతో పర్యావరణనికి మేలు చేకూరుతుందని, ఎవరు అడవిలోకి వెళ్ళి అడవి జంతువులను చంపే అధికారం లేదని,మానవ మనుగడకు జంతువులు ఎంతో ముఖ్యమో,అడవి సంరక్షణ చేయడం కూడా అంతే ముఖ్యమని ఫారెస్ట్ అధికారుల అన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర




శాయంపేట, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 52 లక్షల 60 వేల 320 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదికల ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కొండంత అండగా నిలిచి వారి కష్టసుఖాలు పాలుపంచుకుంటూ ఆడబిడ్డల తల్లిదండ్రులకు కొండంత అండగా ఉంటూ వారి పెళ్లిలకు పెద్దన్నలా సహాయ సహకారాలు అందజేస్తున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా రేవంత్ రెడ్డి సర్కార్ దళితులకు రిజర్వేషన్ కల్పించిందని అన్నారు. రైతులు గతంలో లాగా భూపట పాస్ బుక్ పొందాలంటే ఎమ్మార్వో ఆఫీస్ లో చుట్టూ తిరిగేవారని ఇకముందు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూభారతి విధానం ద్వారా సులభంగా పట్టా పాస్ బుక్ పొందే అవకాశం కల్పించిందని అన్నారు. మహిళలకు త్వరలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి ఉచితంగా మిషన్లను పంపిణీ చేస్తామని తెలిపారు. రాజీవ్ యువ వికాస్ లో దరఖాస్తు చేసుకున్న అర్హులకు సబ్సిడీతో కూడిన రుణాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు సభ్యులు బాసని చంద్ర ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్,ఆర్ ఐ రమేష్ కుమార్,మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు అబ్బు ప్రకాశ్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి,నాయకులు చిందం రవి, బాసని రవి శాంత, మార్కండేయ, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి,మారేపల్లి రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థినికి ఘన సన్మానం..



నడి కూడ ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో కడు పేదరికంలో ఉన్న ఒక సాధారణ ఆటో డ్రైవర్ కోడెపాక సారయ్య కుమార్తె అనుజ్ఞ దేవి ఎంబిబిఎస్ సీటు సాధించడం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అనుజ్ఞ దేవికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంబిబిఎస్ విద్యార్థిని మాట్లాడుతూ పట్టుదలతో చదివితే ఎవరైనా ఏదైనా సాధించవచ్చునని నేను ఎంబిబిఎస్ పూర్తి అయిన తర్వాత పేదలకు ఉచిత వైద్యం చేస్తానని అన్నారు. విద్యార్థినిని  తెలంగాణ రాష్ట్ర మాదిగ జర్నలిస్టుల ఫోరం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్ శాలువాతో సన్మానించారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే..



మరిపెడ,ఏప్రిల్ 18,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ సి ఎం చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా చర్చి నుండి మొదలుకొని కార్గిల్ స్థూపం వరకు సిలువతో ప్రదర్శన నిర్వహించారు.ఏసుక్రీస్తును సిలువ వేసిన దినము ప్రపంచ చరిత్రలోనే అతి ప్రాముఖ్యమైన దినంగా గుడ్ ఫ్రైడే గా వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. నేడు ప్రతి క్రైస్తవుడు మానవుడు క్రీస్తును పోలి ఆయన చూపించిన మార్గంలో ప్రయాణించాలి పాపక్షమాపణ ప్రేమ సోదర భావం ఐక్యతలు జీవించాలని క్రైస్తవ మత ప్రబోధలు సూచించారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ సురేష్, సిస్టర్స్ ప్రిన్సిపల్ డీనా మదర్,షీనా,సిస్టర్స్,సంఘ పెద్దలు బొడ్డు ఆనందరావు, జిల్లపల్లి రాజు,మెరుగు సంజీవ,సల్వాది,పాండు, బెన్నీ థామస్,భాస్కర్ రెడ్డి, బాలు,జిల్లా పల్లి రంజిత్, చందు,ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...





### దళారులను ఆశ్రయించి మోసపోవద్దు..
### సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నాం..
### ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్...
### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే...

కేసముద్రం,ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి అన్నారు.కేసముద్రం సింగిల్ విండో ఆధ్వర్యంలో మండలంలోని మహమూద్ పట్నం, ధన్నసరి సింగిల్ విండో ఆధ్వర్యంలో ఉప్పరపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మురళి నాయక్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని, నాణ్యత ప్రమాణాలు పాటించి, రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు ఏ గ్రేడ్ కు రూ.2320, కామన్ రకానికి రూ.2300 చొప్పున పొందాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన సన్నరకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ గా ఇస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన బస్తాలు, తాగునీటి సౌకర్యం,ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. గత ప్రభుత్వం మాటలకే పరిమితం అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేదవానికి సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ శాఖ సూచన మేరకు దాన్యం రాశుల వద్ద టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని ఎమ్మెల్యే మురళి నాయక్ రైతులకు సూచించారు.

**ఇసంపల్లి సువర్ణ, యుగంధర్ ఇంటిలో భోజనం చేసిన ఎమ్మెల్యే...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు సన్న రకం బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో మహమూద్ పట్నం గ్రామంలో ఎమ్మెల్యే మురళి నాయక్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎస్ ఐ మురళీధర్ రాజ్ తో పాటు పలువురు పార్టీ నాయకులు, మహిళలతో కలిసి దళితవాడలోని ఇసంపల్లి సువర్ణ, యుగంధర్ ఇంటికి వెళ్లి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే మురళి నాయక్ ను శాలువాతో సత్కరించారు. ఆయా కార్యక్రమాలలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు మర్రి రంగారావు,దీకొండ వెంకన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్ డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్, తౌర్య తండా మాజీ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్, మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, నూకల వెంకటేశ్వర్లు, తోట వెంకన్న, మండల వ్యవసాయ శాఖ అధికారి బి వెంకన్న తోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటాను




### మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్

గూడూరు ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ ( సూర్య) పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ అన్నారు మండల కేంద్రంలోని బారాస పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బారాస పార్టీలో చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ నూతనంగా పార్టీలో చేరిన సుమారు 50 కుటుంబాలకి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని బారాస పార్టీ అధికారంలో ఉన్నంతకాలం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజలకు అండగా నిలిచిందని ఈనెల 27వ తేదీన వరంగల్లో జరిగే భారత మహాసభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బరాస మండల అధ్యక్షులు  అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి మహమ్మద్ ఖాసిం, మాజీ ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ కోబల్ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు నాగరాజు,మాజీ ఎంపీటీసీ బోడ కవిత భాస్కర్,మాజీ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులుభూక్యా కిషన్,  బానోతు బాలు బానోతు శీను గుగులోతు భాస్కర్,బానోతు రమేష్, మన్న గుగులోత్ జనార్ధన్,భూక్యా పాండు, గుగులోత్ ఈర్య, గుగులోత్ భాస్కర్, భూక్య కిషన్,మోహన్  జవహర్లాల్,దొంత వీరస్వామి, భూక్యచంద్ర, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్,సీనియర్ నాయకులు కటార్ సింగ్,మండల కో ఆప్షన్ రహీం పాషా,వర్కింగ్ ప్రిసెండెంట్ జలగం సంపత్ రావు,వేణుమాధవ్ రెడ్డి,బానోతు నర్సింహా నాయక్ ,కోడి రవి,జరపల మోతిలాల్,బానోతు అమృ, బానోతు బాలు మండల భారత నాయకులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆత్మకూరు మండల ఎంఆర్పిఎస్ నాయకులు





ఆత్మకూరు , ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య): పద్మ శ్రీ అవార్డుగ్రహీత జాతీయ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ను పద్మ శ్రీ అవార్డు వచ్చినందుకు గాను ఆత్మకూరు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతూ ఆత్మీయంగా పలకరించి ఆత్మకూరు మండల కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ తేది నిర్ణయం చేసుకొన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మంద రవి మాదిగ నత్తి చందర్ మాదిగ నాగేల్లి రాజు మాదిగ నత్తి కర్ణాకర్ మాదిగ లు మొదలగు వారు పాల్గొన్నారు.

## సార భద్రమ్మ పార్థివ దేహాన్ని సందర్శించిన గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్..



కేసముద్రం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన సార భద్రమ్మ శుక్రవారం మృతి చెందగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ భద్రమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని కోరుకుంటూ మృతురాలు భద్రమ్మ కుమారులు సార లాలయ్య గౌడ్,రాజు గౌడ్ లను పరమార్శించి ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ పరామర్శలో సమ్మయ్య గౌడ్ వెంట గంధసిరి వెంకటేశ్వర్లు, పెదగాని వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ మేడి ఉపేందర్, కోతి వెంకటరమణ, యుగంధర్ బండారి, తెలంగాణ శ్రీనివాస్ నాయక్, గంధసిరి మల్లేష్, సాంబయ్య,మునికుంట్ల కన్నయ్య, సాంబయ్య తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ సహకారంతో ప్రతి పథకాన్ని పొందాలి





### ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్
### ధాన్యంకొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే.....

నెల్లికుదురు ఏప్రిల్ 18 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వసహకారంతో ప్రభుత్వంఅందించే పథకాన్ని ప్రతి ఒక్కరుపొందాలనిమహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మునిగలవీడులోఐకెపి, శ్రీరామగిరి పిఎసిఎస్ సెంటర్లు,నెల్లికుదురులో పిఎసిఎస్, కాచికల్ ఐకెపి సెంటర్లను ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ కొబ్బరికాయ కొట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూరైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.రైతు తీసుకొచ్చినధాన్యానికినాణ్యతను చూసిసరైనధర అందజేయాలని అన్నారు.ప్రభుత్వంప్రజల కోసం సేవ చేయడానికి సిద్ధంగా ఉందని ప్రభుత్వానికి సహకరిస్తూప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లుగుండ వెంకన్న,కాసం లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్లు తూర్ల నరేందర్, రావుల సతీష్,



ఐకెపి ఎపిఎం వరదయ్య, ఆర్ ఐ అబ్దుల్ రహమాన్,సీఈఓ లు పందారపు యాదగిరి, కత్తుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గొల్లపల్లి ప్రభాకర్, జిల్లా నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి బాలాజీ నాయక్, కాసం లక్ష్మారెడ్డి, ఆకుతోట సంతోష్, ఇట్టే దేవేందర్ రెడ్డి, కుమ్మరి కుంట్ల మౌనేందర్, ఐకెపి నిర్వాహకులు సునీత,మంజుల,అశోక్, తదితరులు ఉన్నారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం శుభపరిణామం



### ప్రసన్నాంజనేయ స్వామి చల్లని చూపు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్ధన
### - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (ఉప్పల మల్లన్న) దేవాలయంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి గణపతి నంది విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సాంప్రదాయ బద్ధంగా ఈ క్రతువు నిర్వహించారు. కన్నుల పండువగా జరిగిన ఈ వేడుకలలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు వారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉందన్నారు. అటువంటి మహిమాన్వితమైన స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం కొబ్బరికాయలు కొట్టి నివేదన చేసుకునేందుకు శ్రీ పంచముఖ ఆంజనేయ విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం శుభపరిణామమన్నారు. ఆ ప్రసన్నాంజనేయ స్వామి చల్లని చూపు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రతీ ఒక్కరూ జీవితంలో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం విగ్రహ దాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్



జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి మాజీ జీసీసీ చైర్మెన్ ధరావత్ గాంధీ నాయక్ మండల అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ చింత రవి మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్ మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య ఆలకుంట యాదగిరి చిలుపురం సోమయ్య తీగల సత్తయ్య బస్వ వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు ఆలయ ప్రధాన అర్చకులు పెద్దాపురం వేంకటేశ్వర శర్మ కమిటీ సభ్యులు రెడ్డిరాజుల కొండయ్య బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు పందెనబోయిన మధు బూడిద ప్రశాంత్ బీఆర్ఎస్ నాయకులు గ్రామ కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత



భీమదేవరపల్లి, ఏప్రిల్ 18(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గత కొంత కాలంగా పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పార్నంది వెంకటయ్య ఇటీవల మరణించగా, మృతుడి కుటుంబానికి, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ పెద్ది వెంకటనారాయణ శు క్రవారం 50 కిలోల బియ్యాన్ని అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ భాష, మాజీ సర్పంచ్ గోనెల సంపత్, పెద్దవేని కొమరయ్య, కదిరె బాబు, డప్పు శ్రీనివాస్, కనకం నరేష్, మల్లయ్య, ప్రభాకర్, పోచయ్య, సృజన్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన మామిడి రైతులను పరామర్శించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





ఆత్మకూరు , ఏప్రిల్ 18, మేజర్ న్యూస్( సూర్య): ఆత్మకూరు మండలం లోని కటాక్షపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షం,వడగాలుల వలన దెబ్బతిని నష్టపోయిన మామిడి తోటలను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు.పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని,ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇప్పించి సహకరిస్తాననిలి. హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధికారులు మండల పార్టీ ముఖ్య కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం







**ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

గూడూరు ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ (సూర్య): రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అనిఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు శుక్రవారం రోజున మండలంలోని అయోధ్య పురం గ్రామంలో స్వర్ణ భారతి వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ రైతులకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్వేత నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న మధు చంటి స్వామి,పూజారి శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులుపాల్గొన్నారు.

# 11కేవీ లైన్ వైర్‌లను షిఫ్టింగ్ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి









ఆత్మకూరు ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య ): ఆత్మకూరుమండలం లోని నీరుకుళ్ళ గ్రామంలో ఇండ్లపై నుండి వెళ్తున్న కరెంట్ 11కేవీ లైన్ వైర్ లను షిఫ్టింగ్ చేసే కార్యక్రమాన్ని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం విద్యుత్ అధికారులతో కలిసి నూతన కరెంటు స్తంభాలను జనావాసాలకు దూరంగా నాటించారు. ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్డిఎఫ్ నిధులనుండి 1కోటి 41 లక్షల 98 వేలు నిధులు వెచ్చించామని అన్నారు.నీరుకుళ్ళ గ్రామంలో అర్షం కుమారస్వామి కి చెందిన అన్నదాత ఫర్టిలైజర్ షాప్ వర్షానికి నేలమట్టం కాగా వారి షాప్ ను ఎమ్మెల్యే పరిశీలించి, ప్రభుత్వం నుండి అందాల్సిన ఆర్థిక సాయం అందజేస్తామని బాధితులకు భరోసా ఇచ్చారుఅనంతరం నీరుకుళ్ళ క్రాస్ రోడ్ వద్ద గల ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారికి 100 గజాల ఇంటి స్థలాన్ని పంపిణీ చేసి, ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దబోతున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల ముఖ్య కాంగ్రెస్ శ్రేణులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## పీ ఆర్ టీ యు కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో పదవీ విరమణ,పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం..




కేసముద్రం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని రెడ్డి సేవా సంఘం ఫంక్షన్ హాల్ లో పీ ఆర్ టీ యు కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షులు పొదిల వెంకట రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో సొసైటీ సభ్యులు,ఇటీవల పదవీ విరమణ,పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సొసైటీ కార్యవర్గం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఘనంగా సన్మానించిన వారిలో విశ్రాంత గెజిటెడ్ హెడ్మాస్టర్, మాజీ ఎంఈఓ కొత్త జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సోమిరెడ్డి, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులలో బండారు నరేందర్, బిల్లి పెళ్లి లక్ష్మయ్య,తుంకి వినోద్ రాజు, రుద్రపాటి రాజయ్య, కుర్న హరినాథ్, బానోత్ వాగ్య, కొప్పుల శంకర్,చిలక నాగయ్య, మార్గం శ్రీనివాస్, మార్కండేయ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాగనబోయిన వెంకటేశ్వర్లు,కోశాధికారి వెలమల భాస్కర్ రావు, ప్రధానకార్యదర్శి బండారు హరికృష్ణ, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్, బీరం జనార్ధన్ రెడ్డి తో పాటు పలువురు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వాదం



దేవరుప్పుల ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని రామరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బోయిని యాదగిరి కుమారుడు బోయిన ఉపేందర్ వివాహానికి శుక్రవారం హాజరై నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మాజీ ఏఎంసి డైరెక్టర్ కూతాటి నరసింహులు మండల యూత్ అధ్యక్షులు బానోతు నవీన్ నాయక్ మండల పార్టీ ముఖ్య నాయకులు గ్రామ కార్యకర్తలు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## బండి ఉప్పలయ్య కుటుంబానికి పరామర్శ



దేవరుప్పుల ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని రామరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బండి ఉప్పలయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకొని శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా నాయకులు పల్లా సుందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మాజీ ఏఎంసి డైరెక్టర్ కూతాటి నరసింహులు మండల యూత్ అధ్యక్షులు బానోతు నవీన్ నాయక్ మండల పార్టీ ముఖ్య నాయకులు గ్రామ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పసికందు మృతిపై స్పందించిన జిల్లా యంత్రాంగం

### సీహెచ్ సీ సూపరిండెంట్ సస్పెండ్ కు వైద్య విధాన పరిషత్ కమిషనర్ కు నివేదిక
### సీహెచ్ సీ వైద్యురాలు అపర్ణ సస్పెండ్
### సీహెచ్ సీ వైద్యుడు భరత్ విధుల నుండి తొలగింపు
### పిహెచ్ సీ వైద్యురాలు స్వప్న, స్టాఫ్ నర్స్ లకు మెమోలు జారీ
### జనగాం కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు

పాలకుర్తి ఏప్రిల్ 18మేజర్ న్యూస్ (సూర్య) పసికందు మృతి చెందిన సంఘటన జిల్లా యంత్రాంగం స్పందించి, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. పురిటి నొప్పులతో ప్రశావానికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన యాట అర్చన పట్ల వైద్యుల నిర్లక్ష్యం వల్లే పురిటిలో పసికందు మృతి చెందడంతో గురువారం జిల్లా వైద్యాధికారి మల్లికార్జున రావు విచారణ చేపట్టి వివరాలతో కూడి నివేదికని జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పురిటి ప్రస్తుతను మృతి చెందడంతో, పాలకుర్తి సిహెచ్ సీ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పరమేశ్వరి నిర్లక్ష్యం చేస్తూ విధులకు హాజరు కాకపోవడంతో, పర్యవేక్షణ లోపించడం వల్ల పరమేశ్వరీ ని సస్పెండ్ చేయాలని రాష్ట్ర వైద్య విధానం పరిషత్ కమిషనర్ కు నివేదిక సమర్పించమని డిఎంహెచ్వో తెలిపారు.పసికంలు మృతి కారణమైన గైనకాలజిస్ట్ డాక్టర్ అపర్ణను సస్పెండ్ చేశారు. గత ఐదు రోజులుగా విధులకు గైరాజరైన డాక్టర్ భరత్ ను విధుల నుంచి తొలగించామని తెలిపారు. ప కందు మృతికి నిర్లక్ష్యంగా వ్యవహరించిన పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ స్వప్నకు మేమొ జారీ చేశామని తెలిపారు. పురిటి నొప్పులతో బాధపడుతున్న అర్చన పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తూ, నిర్లక్ష్యంగా ప్రవర్తించిన సి హెచ్ సి స్టాఫ్ నర్సులు నీల, కృష్ణవేణి లకు మేమొలు జారీ చేశామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం వచ్చే రోగుల పట్ల సభ్యకరంగా ప్రవర్తించి నిర్లక్ష్యంగా వహిస్తే ఇంతటి వారినైనా ఉపేక్షించే లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేస్తామని డిఎంహెచ్వో తెలిపారు.

# భర్త మద్యానికి బానిసయ్యాడని భార్య ఆత్మహత్య




దేవరుప్పుల ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ (సూర్య):భర్త మద్యానికి బానిసయ్యాడని కుటుంబ పోషణ భారమైందని భార్య ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కడవెండి గ్రామంలో చోటుచేసుకుంది. దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ కథనం ప్రకారం.. మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన రూషగాని అజయ్ భార్య సోని ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు తండ్రి నాగంపల్లి సాంబరావు మలక్ పల్లి గ్రామం ధర్మసాగర్ మండలం హన్మకొండ జిల్లాకు చెందిన వ్యక్తి శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా తన పెద్ద కూతురు సోని ని గత 4 సంవత్సరాల క్రితం రూషగాని అజయ్ కి ఇచ్చి వివాహం చేశాను వారికి 14 నెలల బాబు కూడా ఉన్నాడని, గత కొంతకాలంగా నా అల్లుడు అజయ్ మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకుండా తిరుగుతున్నాడని కుటుంబ పోషణ భారమైందని గురువారం సాయంత్రం నా కూతురు సోని మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని తన తాతమ్మ రాధమ్మ చూసి చుట్టుపక్కల వారికి చెప్పగా వెంటనే తలుపులు పగలగొట్టి ఉరి తొలగించి ఊపిరి ఉండగా చికిత్స నిమిత్తం మొదటగా ఆయుష్మాన్ ప్రైవేట్ హాస్పిటల్ నందు ప్రథమ చికిత్స చేయించి వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం మెడికవర్ హాస్పిటల్ కు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 10:20 నిమిషాలకు మరణించిందని నా కూతురు మరణం పై ఎలాంటి అనుమానం లేదని పంచనామ నిర్వహించి పోస్టుమార్టం అనంతరం నా కూతురు శవాన్ని మాకు అప్పగించగలరని ఫిర్యాదు చేయగా, ఎస్సై సృజన్ కుమార్ కేసు నమోదు చేసి ఎమ్మార్వో అండాలు చేత పంచనామ నిర్వహించి దర్యాప్తు జరుగుతుందన్నారు. ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య కు హరిత నివాళులు.



### వన ప్రేమి-జన ప్రేమి వ్యవస్థపాక అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య.

కొత్తగూడ ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రం లో వన ప్రేమి -జన ప్రేమి స్వచ్ఛంద సేవా సంఘం మరియు అటవీ శాఖ మరియు పర్యావరణ ప్రేమికుల ఆధ్వర్యంలో మండల కేంద్రం లో పద్మశ్రీ వన జీవి రామయ్య కు హరిత నివాళులు అర్పిస్తూ ర్యాలీ ప్రదర్శన అనంతరం అంగడి సెంటర్ లోని భారీ వృక్షానికి వన జీవి రామయ్య చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి అక్కడికి వచ్చిన ప్రజలను ఉద్దేశించి వన ప్రేమి డాక్టర్ పులు సం సాంబయ్య మాట్లాడుతూ వనజీవి రామయ్య మన మధ్యలో లేకపోయినా ఆయన పర్యావరణానికి కోటికి పైగా వృక్షా లను నాటి భూమిమీద ఉన్న సమస్త జీవకోటికి ఆదర్శ ప్రాయుడుఅయ్యాడు,భవిష్యత్ తరాలకు ఆయన హరిత పితామహుడు అయ్యాడు భూమి మీద ఉన్న పశు పక్ష్యాధులకు తోబుట్టువు అయ్యాడు అందుకే ప్రతి ఒక్కరు పద్మశ్రీ వన జీవి రామయ్య జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని మొక్కలను విరివిగా పెంచి పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడాలని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అతడు పర్యావరణానికి చేసిన సేవను గుర్తించి ఏకో పార్కులకు పద్మ శ్రీ వన జీవి రామయ్య నామకరణం చేయాలనీ అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై వన జీవి రామయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశాడు ఇంకా అతని జీవిత చరిత్రను పాఠ్యంశాలలో చేర్చినట్లయితే విద్యార్థులు బాల్యం నుండే పర్యావరణం, మొక్కల పెంపకం పైన ఆసక్తి కనబరిచి ఫ్లోరా, ఫౌన పట్ల జాలి, దయ కలిగి ఉంటారని వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య పిలుపు నిచ్చాడు. ఈ కార్యక్రమం లో కొత్త గూడ మండల విద్యాశాఖధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, సాదిరెడ్డి పల్లి పాఠ శాల హెడ్ మాస్టర్ కల్తీ శ్రీనివాస్ పర్యావరణ ప్రేమికులు మంకిడి ఉపేందర్, గట్టి సమ్మయ్య, జోగా సంపత్, ఈసం సమ్మయ్య, పత్తిపాక వెంకన్న చారి, పూనెం సందీప్,ఏంపల్లి రమేష్,అటవీ శాఖ నుండి రాకేష్, అశోక్, రవి, రమేష్, భాగ్య, రజిని, లక్ష్మీ, వసుమతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

### మానవత్వంతో హాస్పటల్ కు తరలించిన ఎస్ఐ సృజన్ కుమార్



దేవరుప్పుల ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌడూర్ శివారులో శుక్రవారం రాత్రి 2 గంటల సమయంలో మైల అనిల్ అనే యువకుడు ఏపీ 10 ఎస్ 3347 ద్విచక్ర వాహనంపై నుండి సెల్ఫ్ స్కిడ్ అయి రోడ్డు పక్కనే ఉన్న ముళ్ళ పొదలలో రక్తపు గాయాలతో పడి ఉండగా ఆ సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ సృజన్ కుమార్ తన సిబ్బంది గమనించి 108 కు కాల్ చేసి చికిత్స నిమిత్తం జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తన మానవత్వం చాటుకున్నారు.